ప్రజాశక్తి

మంగళవారం 12 ఆగష్టు 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఉచిత ప్రయాణానికి మార్గం సుగమం

- జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 11.27 లక్షల మంది మహిళలు..
- 216 గ్రామాలకు బస్సే లేదు
- ప్రధానమైన రూట్లలోనే రాకపోకలు
- జిల్లాలో 350 బస్సుల్లో 'ఉచిత' ప్రయాణానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒకప్పుడు ఆర్టీసీ బస్సు కోసం గ్రామాల్లో ఎదురుచూసేవాళ్లు. ఉదయం నుంచీ రాత్రి పొద్దు పోయే వరకూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం. పట్టణాల్లో పనులు చూసుకొని ఆఖరు బస్సు ఎక్కి రాత్రి 10 గంటల తర్వాత ఇళ్లకు చేరేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి ▶ 2లో

చీరాలలో కురుస్తున్న వాన

చీరాలలో జోరువాన

జలమయమైన రహదారులు

▶ 4లో



ఉచిత ప్రయాణానికి మార్గం సుగమం

(మొదటిపేజీ తరువాయి)

లేదు. ఆటోలు, ద్విచక్రవాహనాల రాకతో ప్రయాణం సలువైంది. ఇంట్లో నుంచి బయటకు రాగానే ఆటో ఎక్కడమో లేక బండిపైనో బయలుదేరి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో వందలాది ఆర్టీసీ బస్సులకు జనం లేక వాటిని రద్దు చేశారు. డిపోల నుంచి కనీసం ప్రతి మండలానికి బస్సు ఉండేది. పల్లెల్లో రాత్రిపూట ఆర్టీసీ బస్సు ఉండేది. ఉదయాన్నే జనాన్ని ఎక్కించుకుని పట్టణాలకు వచ్చేది. ఇప్పుడు వాటి సంఖ్య తగ్గింది. ఇంకా చెప్పాలంటే పల్లెలకు బస్సులు లేవు. ప్రధాన రహదారుల్లోనే బస్సులున్నాయి. రాకపోకలు కూడా ఈ రోడ్లలోనే ఉన్నాయి. మారుమూల ప్రాంతాలకు బస్సులు ఎప్పుడో రద్దయ్యాయి. ఇప్పుడు స్త్రీశక్తి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేస్తోంది. ఆగస్టు 15 నుంచీ ఈ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 350 బస్సులను మహిళల కోసం ఉచితంగా ప్రయాణించేందుకు ఏర్పాటు చేశారు. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రమంతటా ప్రయాణం చేయడానికి వీలుంది. అయితే జిల్లాలో 38 మండలాలుంటే అందులో మూడొంతుల గ్రామాలకే ఆర్టీసీ బస్సుసౌకర్యం ఉంది. 866 రెవెన్యూ గ్రామాలకు గానూ 650 గ్రామాలకు బస్సు సౌకర్యం ఉంది. ఈ గ్రామాల మహిళలకే ఉచితం అందనుంది. ఒక వేళ బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి వీలుంది. బస్సు లేని గ్రామాల నుంచి మళ్లీ ఆటోలపై రావాల్సిందే.. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 11.27 లక్షల మంది మహిళలున్నారు. ఇప్పుడు వీరంతా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి అర్హత పొందారు. విద్యార్థినులకూ ఉచిత సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇక ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలకు ఇబ్బందుల్లేకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు వీటిపై ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆగస్టు 15న లాంఛనంగా ఈ పథకం ఆమలులోకి రానుంది.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-సిఎస్‌పురం

సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరుడికి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలపై ప్రజలు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే దానికి సంబంధించిన విషయాలన్నింటినీ అధికారులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హుస్సేన్, ఇఓపిఆర్‌డి రమణయ్య, ఎంఇఓలు జె.ప్రసాద్‌రావు, రాజాల కొండారెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, ఎపిఓ శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీలు ఉపాధి హామీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో బ్రహ్మయ్య

CHANGE OF SURNAME

I, **MAHAMED JILANI BAIG (Old Name),** S/o. Moghal Mahaboob Beg, Occupation: Govt. Rtd. Employee, Residence of 37-1-160(123), Islampet, 2nd Lane, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my surname to **MAHAMED JILANI BAIG** to **MOGHAL JILANI (New name),** S/o. Moghal Mahaboob Beg. Here after my name is known as **MOGHAL JILANI** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

CHANGE OF SURNAME

I, **MAHAMED MUNTAZ BEGUM (Old Name),** W/o. Moghal Jilani, Occupation: Home Maker, Residence of 37-1-160(122), 2nd Lane, Islampet, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my surname from **MAHAMED MUNTAZ BEGUM** to **MOGHAL MUNTAJ BEGUM (New name),** W/o. Moghal Jilani. Here after my name is known as **MOGHAL MUNTAJ BEGUM** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

CHANGE OF SURNAME

I, **MAHAMED ABDULLA BAIG, (Old Name)** S/o.Moghal Jilani, Occupation: Self Employed, Residence of 37-1-160(123), Islampet, 2nd Lane, Near Makka Majid, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my surname to **MAHAMED ABDULLA BAIG** to **MAHAMMAD ABDULLA BAIG (New name),** S/o. Moghal Jilani. Here after my name is known as **MAHAMMAD ABDULLA BAIG** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

IN THE COURT OF THE MVACT CUM XI ADDL. CHIEFJUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
M.V.O.P.No. 34 OF 2020

Between:
Shaik Ramjan Bee and Others ...Petitioners
A N D
A. Chinna Lukaiah and Others ...Respondents

To,
1. Shai Anwar, S/o. Ameer, Aged :Major, Occ: Driver, R/o. Epurupalem Village, Chirala Mandal, Prakasham District-523166.

Please take notice that the above petitioners have filed the case for grant of compensation for the death of by name Shaik Khadarvalli, in a motor vehicle accident which occurred on 22-04-2017 under the limits of **P.S. Chirala Rural.**

The above case is posted to **09-09-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]

Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMULU, Advocates,
Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers,
Opp:Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
F.C.O.P. 840/2024

బిట్వీన్
గాలి హేమంత్ కుమార్ ...పిటీషనర్
అండ్
గాలి (నలాది) లావణ్య ...రెస్పాండెంటు

నోటీసు

టు, రెస్పాండెంట్:
గాలి (నలాది) లావణ్య, W/o.గాలి హేమంత్ కుమార్, D/o.నలాది అంకాలు, క్రిస్టియన్, వయస్సు: సుమారు 32 సం॥లు, ఇసుకపల్లి గ్రామం, రేపల్లి, బాపట్ల జిల్లా-522265

పైనెంబరు పిటీషన్‌లో పైతెలిపిన పిటీషనర్ గారు మీపై అండర్ సెక్షన్ 18 & 19 ఆఫ్ డైవర్స్ యాక్ట్ రీడ్ విత్ సెక్షన్ 60 ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనర్ మరియు రెస్పాండెంట్‌కు మీ మధ్య జరిగిన వివాహాన్ని నల్ & వైడ్ గా డిక్లేర్ చేయమని పైకోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు కోర్టుద్వారా పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసియున్నారు. కావున పైపిటీషన్‌లో మీ హాజరు కొరకు **తేది. 20-08-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉ॥గం॥ **10.30** ని॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని పైతెలిపిన శ్రీ కోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పైపిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవనిభావించి శ్రీకోర్టువారు మీపరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది. (By order of the Hon'ble Court)

Sista Veera Venkat, Sista Srinivasa Murty(VASU)
B.S. Latha, Karishma Achalla, G. Satyanarayana
K.S.D.S. Chaitanya & S. Deepak.
Advocates, Visakhapatnam.
Cell: 9848919313, 7702491313.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి

దొనకొండ మండలంలో పెద్దన్నపాలెం గ్రామ నివాసి మల్లేల పోలిరెడ్డి, తండ్రి: రామసుబ్బారెడ్డి, హైదరాబాద్ నివాసి తోట ఓబుల్‌రెడ్డి, తండ్రి: రాజగోపాల్‌రెడ్డి లము కలిసి మార్కాపురంలోని సర్వే నెంబరు 983లో ఎ॥9.32 సెంట్లు కొనుగోలు చేశాము. డాక్యుమెంటు నెం:1108/2023. వ్యాపార నిమిత్తం తామిద్దరం హైదరాబాద్‌లో ఉంటున్నాము. ఒరిజినల్ డాక్యుమెంట్లు మా బావగారు బమ్మిరెడ్డి రాజులరెడ్డి ఇంటిలో ఉంచడం జరిగింది. 22-07-2025వ తేదీన తాము ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకుని హైదరాబాద్ వెళ్లే క్రమంలో మార్కాపురం ఆర్‌టిసి బస్టాండులో జారిపోయినవి. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

ఇట్లు
మల్లేల పోలిరెడ్డి,
తోట ఓబుల్‌రెడ్డి
సెల్:8143184307

డాక్యుమెంట్లు పోయినవి

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామానికి చెందిన కసుకుర్తి ప్రభుదేవ్ S/o ధనరాజు కు సంబంధించిన, మార్టూరు గ్రామం సర్వేనెంబర్ 774/1కి సంబంధించి మార్టూరు రిజిస్టార్ ఆఫీసులో రిజిస్టర్ చేయబడిన డాక్యుమెంట్ నెంబర్ 2040/2018 మరియు 2039 బై 2018 మరియు 2037/2018కి సంబంధించిన, ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. ఇంకొల్లు అంబేద్కర్ నగర్ నుండి ద్విచక్ర వాహనముపై బస్టాండుకు పోవుచుండగా, బ్యాగ్‌తో సహా ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. అవి దొరికినవారు ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో కానీలేక ఈక్రింది అడ్రస్‌కు కానీ సమాచారం తెలుపవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
కసుకుర్తి ప్రభుదేవ్
S/o.ధనరాజు
ఇంకొల్లు.
Cell : 9493945172.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No : 40/2023
in
O.S.No : 513/2017

ముత్యాల రామక్రిష్ణారెడ్డి .. డి.హెచ్.ఆర్ / వాది
వర్సస్
ప్రొద్దుటూరు పీరయ్య ..జె.డి.ఆర్ / ప్రతివాది

టు,
జె.డి.ఆర్ / ప్రతివాది చిరునామా
ప్రొద్దుటూరు పీరయ్య తండ్రి చిన్న పీరయ్య, 6వ వార్డు, గుంతపల్లి గ్రామం, పోసుపల్లి పోస్టు, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలో డి.హెచ్.ఆర్ / వాది నీకు కోర్టు నుండి నోటీసులు పంపినను నీవు తీసుకోనందున, నీకు ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా, పైఅమలు అర్జీ నందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తేదీ :14-08-2025న ఉదయం గం10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీఆక్షేపణలు వుంటే తెలుపుకోవలసినది. లేనిచో నీపరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 14-08-2025
స్థలం : గిద్దలూరు

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
డి.హెచ్.ఆర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 323/2020

యక్కలి వెంకటసుబ్బయ్య ...... వాది
వర్సెస్
మేరువ అంజిరెడ్డి ...... ప్రతివాది

టు, అడ్రసు:
మేరువ అంజిరెడ్డి, తండ్రి: లేట్ నాగిరెడ్డి, వయసు: 55 సం॥లు, హిందూ, వ్యాపారం, కురిచేడు గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా మీపై దావా పరిహారం కోరుతూ వాది దాఖలు చేసిన దావాలో మీరు దావా సమన్లు తీసుకొనక తప్పించుకుని కాలాయాపన చేయుచున్నందున పై దావాలో మీరు కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు కోర్టు వారు 20-08-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 20-08-2025

గుమ్మా వెలుగొండయ్య
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9247230531.

మహారాజశ్రీ
గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఓ.ఎస్. 311/2024

బిట్వీన్
దొడ్డా సూర్యనారాయణరెడ్డి (చనిపోయినందున) వారసులు రెడ్డిపోగు మోరి ఝాన్సీపాల్ మరియు 3 ఇతరులు .... వాదులు
వర్సెస్
దొడ్డా పేరిరెడ్డి మరియు 16 మంది ఇతరులు ... ప్రతివాదులు

టు,
డి-10) సీలం లీలావతి, భర్త: రాధాకృష్ణ, వయసు: 42 సం॥లు, నివాసం: డోర్ నెం: 1-153-కె2. చెన్నకేశవనగర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
డి-17) చల్లా చెన్నలక్ష్మి, భర్త: మధుసూదన్‌రెడ్డి, వయసు: 35 సం॥లు, నివాసం: శ్రీశైలం బస్టాండు దగ్గర, దోర్నాల గ్రామం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు ఇరువురు 10వ మరియు 17వ ప్రతివాదులుగా ఉన్నారు. వాది, ప్రతివాదులైన మీ మీద పైన పేర్కొనబడిన కోర్టులో దావా వేసియున్నారు.మీలో 10వ ప్రతివాది మరియు 17వ ప్రతివాదులైన మీకు వాది అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున, మీకు నోటీసు చేరని కారణంగా, కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ఓ.ఎస్. నెం:311/2024లో నోటీసు జారీ చేయమని ఆర్డర్ జారీ చేసియున్నారు. కావున మీరు తేదీ: 19-08-2025న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షముగా దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
కొమ్ము వినోద్‌కాంత్
వాది తరపు అడ్వకేట్,
మార్కాపురం.

కోర్టు వారి సమను
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒంగోలు
I.A.No.515/2023
in
O.S.No.479/2021

శిఘాకొల్లి మురళీధర్ .....పిటిషనర్
మరియు
శిఘాకొల్లి రవికుమార్, మరొకరు ....ప్రతివాదులు

To
1.శిఘాకొల్లి రవికుమార్
తండ్రి లేట్ కాశీవిశ్వనాదం
2. శిఘాకొల్లి సోమశేఖర్
తండ్రి లేట్ కాశీవిశ్వనాధం
పై ఇరువురి నివాసం
ఇంటి నెంబర్:36-1-157/ఏ
అంకమ్మపాలెం,ఒంగోలు

పిటిషనర్, ప్రతివాదులైన మీ ఇరువురు పైన భాగ పంపిణి దావా వేసి డిక్రీని పొంది సదరు డిక్రీ అమలు నిమిత్తం ఫైనల్ డిక్రి పిటిషనును దాఖలు పరచి మీ ఇరువురికి అనేక పర్యాయములు సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయు చున్నందున కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు సమనులు జారీచేయమని ఉత్తర్వులు చేసినారు. కావున మీఇరువురుతేది:22-08-2025న ఉదయం గం 10.30 ని.లకు మీరు స్వయముగా గాని లేదా మీతరుపు న్యాయవాది ద్వారా కాని సదరు కోర్టు వారి ఎదుట హాజరు అయి మీకు గల ఆక్షేపణ లు తెలియ చేసుకొనగలరు. లేని ఎడల సదరు పిటిషన్ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

కోర్టు వారి ఆదేశానుసారం
వాయిదా తేది : 22-08-2025

ఇట్లు
నన్నేబోయన ఆంజనేయులు
న్యాయవాది, జిల్లా కోర్టు ఎదురు,ఒంగోలు
సెల్ : 7893432459

ఒంగోలు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టు లో (సీనియర్ డివిజన్)
EP No : 38/2024.
OS No : 313/2014

రామా అనంత క్రిష్ణయ్య ..... డిక్రిహెూల్డర్
మరియు
1.తన్నీరు నరసయ్య వగైరాలు ....జడ్జిమెంట్ డెటార్సు.

ప్రకటన

To
2nd JDR: తన్నీరు కోటమ్మ
W/o వెంకటేశ్వర్లు,వయసు 60సం.లు.
3rd JDR : తన్నీరు శేషమ్మ
W/o రాఘవులు, వయస్సు 54 సం.ఎలు,
5th JDR: జక్కుల కోటేశ్వరమ్మ
W/o పోతురాజు, వయస్సు 60సం.లు.
10th JDR: కొల్లురి హరిత
D/o రామా బ్రహ్మయ్య, వయస్సు 42 సం.
2,3,5 మరియు **10 JDRs**
నివాసము : కొణిజేడు గ్రామం టంగుటూరు మండలము, ప్రకాశం జిల్లా,

మీకు పైన తెల్పిన EPలో ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ముట్టనందున, కోర్టు వారు మీ నోటీను నిమిత్తము తేది 26-8-2025న వాయిదా వేశినారు, తేది 26-8-2025న ఉదయం10.30.ని.లకు పై కోర్టువారిఎదుట మీరు స్వయంగా గానీ లేక లాయరు గారి ద్వారా గానీ హాజరు పడి, మీఆక్షేపణలు తెలియ చేయగలరు. లేని యడల మీపరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది : 26-08-2025

ఇట్లు
M.గంగాధర్‌రావు
K.శివ ప్రసాదరావు
DHR తరపున న్యాయవాదులు
ఒంగోలు

GIDDALUR MUNICIPALITY

E-Procurement tender notice Roc.No.357/2024/E1, Dt: 11.08.2025
Nits No: 35 to 53 (19 Works)
(BPS 2019 & LRS 2020 Grant - Total Rs 111.65 Lakhs)

Further details can be seen at 'e' procurement Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Giddalur Municipality, Giddalur, Andhra Pradesh.
Ph. 8978382340

Sd/- xxxxxxxxxxx
Commissioner
Giddalur Municipality

ఎదురెదురుగా ఢీకొన్న ఆర్‌టిసి బస్సులు

- ఇద్దరు డ్రైవర్లతో సహా 10 మందికి గాయాలు
- శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఘటన
- భారీగా నిలిచిన ట్రాఫిక్



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సులు

వైద్యశాలలో చికిత్స పొందుతున్న బస్సు డ్రైవర్లు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఎదురెదురుగా ఆర్‌టిసి బస్సులు ఢీకొన్న ఘటనలో ఇద్దరు డ్రైవర్లతో సహ పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ ఘటన పెద్దదోర్నాల మండల పరిధిలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో తుమ్మలబయలు ఎకో టూరిజం 26వ కిలోమీటరు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. నూజివీడు, ఆత్మకూరు డిపోలకు చెందిన బస్సులు ఎదెరెదురుగా వస్తూ ఢీకొన్నాయి. దీంతో బస్సు డ్రైవర్లు ప్రవీణ్, షేక్షావలి, ప్రయాణికులు శ్రీలక్ష్మి, రామిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంకట్రావు, గోపి, రాధిక, రామారావు, నాగేశ్వరరావు, రేవతికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సాయంతో పెద్దదోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలం ఘాట్ రోడ్డు కావడంతో శ్రీశైలం వైపు నాలుగు కిలోమీటర్ల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. దోర్నాల వైపు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. దోర్నాల నుంచి వెళ్లే వాహనాలను గణపతి చెక్‌పోస్టు వద్ద నిలిపివేశారు. పోలీసులు జేసీబీ సాయంతో రెండు బస్సులను రోడ్డు మార్జిన్ తరలించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచి పోవడంతో పయాణికులు అవస్థలు పడ్డారు. అటవీ ప్రాంతం కావడంతో ఆహారం, నీటికోసం ఇబ్బందులు

యు. కొండలరావు

ఎం. రమణయ్య

వి.మాల్యాద్రి

సొసైటీ చైర్మన్ల నియమాకం

ప్రజాశక్తి-పొన్నలూరు : మండలంలోని పొన్నలూరు సొసైటీ అధ్యక్షుడిగా ఉన్నం కొండలరావు, సభ్యులుగా లింగంగుంట బ్రహ్మయ్య, భూమిరెడ్డి ఎరుకుల రెడ్డి నియమితులయ్యారు. ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడిగా మన్నెం రమణయ్య, సభ్యులుగా దేవరపల్లి వెంకటరామిరెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరు సొసైటీ అధ్యక్షుడిగా వడ్డే మాల్యాద్రి సభ్యులుగా కె.మాల్యాద్రి, ఎం. ఆదెయ్య నియమితులయ్యారు.

'చాగంటి'కి ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : సంతపేటలోని శివం శరణాలయంలో చాగంటి పరశురాములు 22వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరశు రాములు అల్లుడు, మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు చాగంటి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, మానవతా సేవా సంస్థ డైరెక్టర్లు తన్నీరు సురేష్, మోటుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : బాపట్ల జిల్లా కారంచేడు గ్రామంలో చెవిటి రజక యువతి దేవిక పై దాడి చేసిన నిందితులను తక్షణం అరెస్టు చేయాలని ప్రకాశం జిల్లా రజక వత్తిదారుల సంఘం, అపార్ట్‌మెంట్ వాచ్ అండ్ ఇస్త్రీదారుల సంఘం సంయుక్త నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో సంఘ అధ్యక్షుడు టంగుటూరి రాము అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల మాలకొండయ్య బీసీలపై దాడులు పెరుగుతున్నాయని, సామాజిక రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా దాడులు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవులమంద రమణమ్మ, మంచికలపాటి శ్రీనివాసులు, డాక్టర్ కష్ణయ్య, గుర్రపుసాల శ్రీను, శోభన బాబు తదితరులు పాల్గొన్నారు.

కొండపి సొసైటీ చైర్మన్‌గా 'రావెళ్ల'

ప్రజాశక్తి-కొండపి

కొండపి సొసైటీ చైర్మన్‌గా రావెళ్ల వెంకట్ రఘునాథ్ బాబును నిమితుల య్యారు. ఈ సందర్భంగా రావెళ్ల వెంకట రఘునాథ్ బాబు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో రైతులకు న్యాయం చేస్తామన్నారు. సకాలంలో రుణాలు ఇప్పించి రాయితీపై విత్తనాలు, ఎరువులు అందిస్తామని తెలిపారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి సత్వరం పరిష్కరించి న్యాయం చేయాలని ఎస్‌పి ఎఆర్. దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని (మీ కోసం) సోమవారం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్‌పి మరియు పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదులపై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్‌పి ఆయా పోలీస్ స్టేషన్ ల సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై. పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం పథకం అమలుతో ఆటో కార్మికులు ఆదాయం కోల్పోతారని, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను కోరింది. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంతేనపల్లి శ్రీనివాసులు, ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగులు వ్యవసాయం లాభసాటిగా లేక బ్యాంకు, ప్రైవేట్ ఫైనాన్స్‌ల ద్వారా ఆటోలు కొనుగోలు చేసి కుటుంబ పోషణ, పిల్లల విద్య ఖర్చులు భరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 56 వేల కుటుంబాలు ఆటో వత్తిపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహనమిత్ర పథకం కింద సంవత్సరానికి రూ.25,000 ఇవ్వాలన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ఇబ్బందులు తీవ్రంగా ఉన్నందున ఇంధనంపై విధించిన వ్యాట్ తగ్గించాలని కోరారు.

జిల్లా మహాభను జయప్రదం చేయాలి

గ్రామపంచాయతీ ఎంప్లాయిూస్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఎం.రమేష్

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిూస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రకాశం జిల్లా 8వ మహాసభను ఈనెల 13న టంగుటూరులో నిర్వహిస్తున్నట్లు యూనియన్ జిల్లా నాయకులు ఎం.రమేష్ తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. శింగరాయకొండ గ్రామపంచాయతీ కార్మికులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టంగుటూరులో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రతిరోజు పారిశుధ్య పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారనిన్నారు. అయినప్పటికీ వారు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సెలవులు ఇవ్వడం లేదని తెలిపారు. జిల్లా మహాసభల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కార్మికులతో మాట్లాడుతున్న ఎ. రమేష్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన దర్శి పట్టణంలోని సందువారిపాలెంలో సోమవారం చోటు చేసుకుంది. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులకు గురవడంతో దమ్ము చక్రాలపై ఉంచారు. ఈ క్రమంలో ఉప్పు ఆదినారాయణ (26) అనే యువకుడు గేదెల వద్ద పేడ తీసుకుని ట్రాన్స్‌ఫారం సమీపంలోనుంచి వెళ్లున్నాడు. వైర్లు తగిలడంతో షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. యువకుడి మృతి పట్ల దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి పట్టణ నాయకులు వాసు, కర్ణ శ్రీను సంతాపం తెలిపారు.

హత్యకేసులోని నిందితుడిపై హత్యాయత్నం

ప్రజాశక్తి-మార్కాపురం

హత్య కేసులో కోర్టుకు హాజరైన నిందితుడిపై ప్రత్యర్థులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మార్కాపురం ఆర్‌టిసి బస్టాండు వద్ద సోమవారం చోటు చేసుకుంది. ప్రయాణికులు అడ్డుకోవడంతో హత్యాయత్నం విఫలమైంది. అందిన వివరాల ప్రకారం.. 2018లో ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో హత్య జరిగింది. ఆ కేసులో అదే గ్రామానికి చెందిన బాపిరెడ్డి నిందితుడుగా ఉన్నాడు. ఈ కేసు మార్కాపురంలోని ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో విచారణ జరుగుతోంది. బాపిరెడ్డి వాయిదాలో భాగంగా సోమవారం కోర్టుకు హాజరయ్యారు. ఇదే కేసులో ప్రత్యర్థులు కూడా కోర్టుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో మార్కాపురం ఆర్‌టిసి బస్టాండుకు చేరుకున్న బాపిరెడ్డి బస్సు ఎక్కాడు. బాపిరెడ్డిపై ప్రత్యర్థి వర్గానికి చెందిన వెంగళరెడ్డి కళ్లలో కారం చల్లాడు. ఇనుప రాడ్లతో దాడి చేయబోయాడు. బస్సులోని ప్రయాణికులు అడ్డుకోవడంతో హత్యాయత్నం విఫలమైంది. అనంతరం వెంగళరెడ్డి తనపై దాడి జరిగిన విషయం గురించి కోర్టులో ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం శుభవాణికి వివరించాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జడ్జి సూచించారు. బాపిరెడ్డి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ ఎం. సైదుబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

పారిశుధ్య కార్మికురాలు మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

బైకు ఢీకొన్న ఘనలో ఓ పారిశుధ్య కార్మికురాలు సోమవారం మృతిచెందింది. ఈ ఘటనలో చీమకుర్తిలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పిన్నిక విజయ (46)అనే కార్మికులు స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ సెంటర్ లో మెయిన్ రోడ్డు పక్కన పారిశుధ్య చేస్తుంది. అదే సమయంలో అటుగా వెళ్తున్న బైకు ఢీకొంది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రురాలిని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె చెందింది. భౌతికాయాన్ని సిఐటియు మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నిపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.పద్మ నివాళులర్పించారు.

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - చీరాల

రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం 28వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. సంఘం సీనియర్ సభ్యులకు సన్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రిటైర్డు అనంతరం రావలసిన బకాయిల గురించి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, సభాధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి, కోశాధికారి గుత్తి శివకుమార్ పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

యువత క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - చీరాల

యువత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, తద్వారా శరీర దారుఢ్యంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ 36వ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు టిడిపి అధికార ప్రతినిధి ఎం మహేంద్రనాథ్, టిడిపి యువనేత ఎం గౌరీ అమర్నాథ్ మాట్లాడారు. రాష్ట్రస్థాయి పోటీలు చీరాలలో నిర్వహించడం గర్వకారణమని అన్నారు. క్రీడా రంగంలో ప్రతిభ చాటిన అథ్లెట్లను అభినందించారు. సాధన, క్రమశిక్షణ పట్టుదలతోనే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన 2వేల మంది అథ్లెట్లు పోటీల్లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్, వన్‌టౌన్ సీఐ సుబ్బారావు పాల్గొన్నారు.

గడియార స్తంభం సెంటర్లో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

చీరాలలో జోరువాన

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా రహదారుల్లో వర్షపు నీళ్లు నిలిచాయి. మసీదు సెంటర్, ముక్కోనపు పార్క్ సహా పల్లపు వీధుల్లో వర్షపు నీరు అధికంగా చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులపై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జారిపకుండా జాగ్రత్తగా ప్రయాణించాల్సి వచ్చింది. అకస్మిక వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వ్యాపార ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీరు పాదచారుల రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. వర్షం కురిసిన ప్రతి సారి ఆ ప్రాంతాలు జలమయం అవుతుండటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

డీఎస్పీ హామీతో ఆందోళన విరమణ

- బాధితురాలిపై పెట్టిన కేసు ఎత్తివేతకు హామీ
- నిందితులపై చట్టం ప్రకారం చర్యలు

ప్రజాశక్తి - చీరాల

కారంచేడుకు చెందిన మూగ, చెవిటి, రజక యువతి దేవిక కుటుంబ సభ్యులపై నమోదు చేసిన కేసు ఎత్తివేస్తామని, బాధితురాలు చేసిన పిర్యాదును వికలాంగులపై వేధింపులకు సంబంధించిన ప్రత్యేక చట్టాన్ని జోడించి నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో బాధితురాలికి న్యాయం చేయాలని చేపట్టిన ఆందోళన తాత్కాలికంగా విరమిస్తున్నట్లు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య తెలిపారు. రజక యువతిపై దాడికి పాల్పడ్డ యార్లగడ్డ శ్రీకృష్ణార్జున భార్యను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారని, నిందితులను రిమాండుకు పంపుతామని హామీల ఇచ్చిన నేపథ్యంలో ఆందోళన వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధితురాలు దేవికను ఇంకొల్లు సిఐ, డీఎస్పీతో సంప్రదించి ఈ నిర్ణయాన్ని వెల్లడించారని అన్నారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ చెప్పిన ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పేరాల జనార్ధన్, కంచర్ల చిట్టిబాబు, కొండవీటి శ్రీను, రవికుమార్, సతీష్, బ్రహ్మయ్య, వీరబాబు, శ్రీనివాసరావు, సూర్య, బాధితురాలి బంధు, మిత్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య

బీసీలకు కొండంత అండ కూటమి ప్రభుత్వం

పాలాభిషేకం చేస్తున్న బిసి నేతలు

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రంలో చేనేత, గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, ఇచ్చిన మాట ప్రకారం చేనేత, గీత కార్మికుల అభివృద్ధికి శ్రీకారం చుట్టడంపైన గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, అనగానీ శివప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని అన్నారు. కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం రాయితీ కల్పించారని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవంకు ముందు ఈ పథకానికి ఆమోదం తెలిపడంపైన చేనేత రంగానికి నూతన జవసత్వాలు వస్తాయని అన్నారు. చితికి పోయిన చేనేత రంగానికి ఆగస్టు నెల నుండి ఉచిత విద్యుత్ అమలుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. దీంతో చేనేతలకు ఆర్థిక వ్యసులు బాటు లభిస్తుందని అన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్ సరఫరాకు ప్రభుత్వానికి అదనంగా రూ.125 కోట్ల వ్యయం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూర నుందన్నారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు పాల్గొన్నారు.

వేటపాలెం : రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి చేయూత ఇస్తుందని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. మండలంలోని దేశాపేట నుండి నూలుమిల్లు సెంటర్ వరకు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ చేనేతల ఆదాయం రెట్టింపు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకులు ఎం గౌరీ అమర్నాథ్, ఆప్కో చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎంఎల్ఏ కొండయ్య

చేనేతల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం చంద్రబాబు చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్, చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్, రూ.5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు, నేతన్న భరోసా' పథకం పేరిట చేనేతలకు ఏడాదికి రూ.25వేలు ఇస్తామని ప్రకటించడం పట్ల చేనేతలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పద్మశాలియ సంఘ అధ్యక్షులు, తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో చంద్రబాబుకు, శాసన సభ్యులు నక్కా ఆనందబాబుకు ధన్యవాదాలు తెలిపారు. వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పాదయాత్రగా మార్కెట్ యార్డు వద్దకు నినాదాలు చేస్తూ వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల లెనిన్, నీటి సంఘం డైరెక్టర్ పాలన రమణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిని డోల శివకుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, మైలవరం గ్రామ అధ్యక్షులు దీపాల ప్రసాద్, డోకుపర్తి గోపాల్, విద్యా కమిటీ చైర్మన్ చిలుకోటి నాగ పసాద్, మాచర్ల నాగరాజు, ఉక్కడాల ఆనంద్, కటకం కుమారస్వామి, కౌతరపు శ్రీనివాసరావు, గాత్రం నారాయణ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న చేనేత నాయకులు, కార్మికులు

అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ

అన్నదాతల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల

రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సిఎం చంద్రబాబు రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కర్లపాలెం నుండి బాపట్ల వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విరాళం అందచేస్తున్న దృశ్యం

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - అద్దంకి

బ్రహ్మంగారి మఠంలోని జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి పూజ మందిర పున నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3కోట్లు మంజూరు చేసింది. భక్తుల నుండి రూ.60 లక్షలు విరాళాలు జమ చేయవలసి ఉన్నందున శ్రీశ్రీ వీర శివకుమార్ స్వామి ఆశీస్సులతో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, అధికార ప్రతినిధి పులుకూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ చేశారు. దాతల ద్వారా సేకరించిన రూ.2.30 లక్షలను అందించారు. అద్దంకికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండముది రమేష్ బాబు దంపతులు రూ.5116 అందజేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం బాపట్ల ప్రధాన కార్యదర్శి ఆళ్లగడ్డ వీర సుందరాచారి, జిల్లా కార్యదర్శి గుండెమెడ వెంకటేశ్వర్లు, ము త్తలూరు హరిబాబు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాల్లో ఏడాది నుండి 19 ఏళ్ల వయసు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా మింగించాలని తెలిపారు. నులిపురుగుల నివారణతో యువత ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వ్యాధులు నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కెపిఒ లలిత రాజేశ్వరి, డిపిఎంఒ మనోజ్, యుపీహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక ఉద్యమం

పోరాటాల బలోపేతానికి సంకేతం

- భుక్తి ,భూమి, భవిత కోసం పోరాటం

- నేడు కనిగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం 17వ జిల్లా మహా సభలు

మహాసభల సందర్భంగా ముస్తాబైన కనిగిరి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా లో వ్యవసాయ కూలీల బతుకులు అంతగా ప్రకాశించడం లేదనే చెప్పాలి. పూట గడపడం కోసం పలుగు, పార,కత్తి, కొడవలి పట్టే చేతులు భుక్తి కోసం , భూమి కోసం, భవిత కోసం(పోరుబాట) ఎర్ర జెండా పట్టాల్సి వస్తుంది. వ్యవసాయ కార్మికుల ఉపాధి, సామాజిక సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా 17వ మహాసభలు నేడు కనిగిరి లో ప్రారంభమవుతున్న తరుణంలో సంఘం ఈ మూడేళ్ళ కాలంలో చేపట్టిన ఉద్యమాలను ఓ సారి పరిశీలిద్దాం. జిల్లాలోని 39 మండలాల వరుస కరువులు,ప్రకతి వైపరీత్యాలు, పాలకుల నిర్లక్ష్యం అన్నీ కలిసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేశాయి. సాగునీటి వనరులు అభివద్ధి లేక సాగు పూర్తిగా పడిపోయింది. పాలక వర్గాలు సాగునీటి గురించి చర్యలు చేపట్టే పరిస్థితి లేదు. అరకొరగా వరి, పొగాకు, మిర్చి, పత్తి వంటి పంటలు సాగవుతున్నాయి. కలుపు మందులు, కోత నూర్పిడి యంత్రాల ప్రవేశంతో కూలీలకు తగినంతపని దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో భుక్తి, భవిత కోసం కూలీలు సంఘంగా ఏర్పడి పోరాటం చేయాల్సిన పరిస్థితి.

సామాజిక ఉద్యమాల్లోనూ.....

వ్యవసాయ కార్మిక సంఘం కూలి ఉద్యమంతో పాటు, సామాజిక ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు, సంఘీభావ కార్యక్రమాలు చేపట్టింది. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. ఇది సాధారణ రికార్డు కాదని, ఒక ప్రజా పోరాట చరిత్ర అని చెప్పాల్సిందే. 2022లో మాచవరంలో దళితుల శ్మాశాన వాటిక భూమి ఆక్రమణ యత్నాన్ని అడ్డుకున్నారు. అలవలపాడు, మారెళ్ల దళితవాడల రక్షణ కోసం సంఘం నడిపిన చర్యలు. హక్కుల పరిరక్షణలో ఓ నిదర్శనం. యూపీలో ఇద్దరు దళిత బాలికల హత్యపై నిరసన, ఛలో ఢిల్లీ క్యాంపైన్‌లో 10 వేల సంతకాల సేకరణ, విజయవాడలో మహా ధర్నాలు ఇవి సామాజిక న్యాయం కోసం సాగించిన స్థిరమైన పోరాటాన్ని సూచిస్తున్నాయి.

ఉపాధి హామీ కోసం పల్లె నుంచి పట్టణం వరకు....

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ప్రత్యామ్నాయంగా దోహద పడుతున్న ఉపాధి హామీ చట్టం పటిష్ఠ అమలుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఉద్యమం చేపట్టిన అనుభవం ఉంది. 2023-24లో 200 కి పైగా గ్రామాల్లో పర్యటనలు, కూలి బకాయిల విడుదల కోసం ధర్నాలు, బిక్షాటనలు, 15 మండలాల్లో చేపట్టిన నిరసనలు ఇవన్నీ ఉపాధి హక్కు సాధనలో సంఘం ఏ మాత్రం వెనుకడుగు వేయలేదని చూపిస్తున్నాయి. 2025 లో కూడా కూలి బకాయిల సమస్యను బలంగా ఎత్తిచూపడం, ఎన్నికల తర్వాత పనులు పున్నప్రారంభం కావాలని గళమెత్తడం, ఆహార భద్రత అంశాన్ని మిళితం చేసి పోరాటం విస్తరించింది.

స్థానిక సమస్యల నుంచి దేశవ్యాప్త మద్దతు వరకూ...

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఢిల్లీ, విజయవాడ, ఒంగోలు ర్యాలీల్లో భాగస్వామ్యం, కేంద్ర బడ్జెట్‌పై నిరసనలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన ర్యాలీలు ఇవి వ్యవసాయ కార్మికుల సమస్యలను ఇతర వర్గాల సమస్యల ప్రభావితం చేసే ప్రయత్నానికి ఉదాహరణలు. స్థానిక సమస్యలపై చేపట్టిన కార్యక్రమాల్లో సంతనూతలపాడు మండలం వేములపాడు దళితవాడకు బస్సు సౌకర్యం కల్పించడం, పెదకండ్లగుంట స్కూల్ విద్యార్థులకు అనుకూలమైన బస్ టైమింగ్స్ మార్పు చేయించడం, అక్రమ నీటి మళ్లింపులను అడ్డుకోవడం, పాఠశాలల సమస్యలకు పరిష్కారం, స్థానికసమస్యల పరిష్కార స్థాయిలో సంఘం చురుకైన పాత్రను చూపిస్తున్నాయి.

మూడేళ్ల ఉద్యమ స్ఫూర్తి .. భవిష్యత్తు ఉద్యమాని బాసట

సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు

గత మూడేళ్ల పాటు చేపట్టిన ఉద్యమం భవిష్యత్తు ఉద్యమానికి బాసటగా నిలుస్తుంది. నేడు, రేపు కనిగిరి టీచర్స్ అకాడమీలో జరగనున్న సభలు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభ సభతో ప్రారంభమవుతాయి. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు పట్టణం మహా ప్రదర్శన, 4 గంటలకు క్లబ్ రోడ్డులో బహిరంగ సభ నిర్వహిస్తారు. రెండవ రోజు ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు పాల్గొంటారు. మహాసభల్లో గత మూడు సంవత్సరాల పోరాటాల సమీక్ష, భవిష్యత్ ప్రణాళికలు చర్చించి నూతన కమిటీని ఎన్నుకుంటారు. ఈ మహాసభలను జయప్రదం గావించేందుకు ప్రజలు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మంత్రిని సన్మానిస్తున్న హరిబాబు, తదితరులు

మంత్రి స్వామికి సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులు అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని టంగుటూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు మక్కెన హరిబాబు తెలిపారు. టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మక్కెన హరిబాబు సోమవారం కలిసి పూలమొక్క అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు , జయవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు యరమోసు సుధాకర బాబు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో 36 మంది లబ్ధిదారులకు రూ.27.73 లక్షల సహాయనిధి చెక్కులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉందన్నారు. అయినప్పటికీ పేదల వైద్యం కోసం ఆర్థిక సాయం అందించడానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం టిడిపి సీనియర్ నాయకుడు మక్కెన వెంకటరావు, ఎం. నిడమానూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్, పాలేటిపాడు గ్రామ సర్పంచి కాకర్లమూడి యోహాను, మర్లపాడు మాజీ ఎంపిటిసి ముత్తినేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిఇడి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రకేసరి యూనివర్సిటీ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన బిఇడి మూడో సెమిస్టర్ ఫలితాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు సోమవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 10,955 మంది హాజరయ్యారు. అందులో 10,339 మంది ఉత్తీర్ణత సాధించారు. 94.37 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. విశ్వవిద్యాలయ స్థాయి, కళాశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపకులపతి, రిజిస్ట్రార్, సిఇ. ప్రొఫెసర్ జి.సోమశేఖర అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఇ. ప్రొఫెసర్ సోమశేఖర, పీజీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పరీక్షల విభాగ సూపరింటెండెంట్ సూడా శివరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతకు అభినందనలు

ప్రజాశక్తి -చీమకుర్తి : చీమకుర్తికి చెందిన మహమ్మద్ కరామత్ పుల్‌హక్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో మిక్స్‌డ డబుల్స్ విన్నర్స్‌గా నిలిచాడు. గత మూడు రోజులుగా విశాఖపట్నంలోని వికాస్ నగర్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ షాప్ ఆధ్వర్యంలో అండర్-19 బాల, బాలికల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహమ్మద్ కరామత్ పుల్‌హక్ పాల్గొని ప్రతిభ చూపాడు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ నాయకులు కరామత్ పుల్ హక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకూరి రవికిరణ్, అధ్యక్ష కార్యదర్శులు తోరటి శ్రీను, పాశం శ్రీనివాసరావు, గొల్లపూడి వెంకట్రావు, నాగరాజు,.మూర్తి,శీనివాసరాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తికి..

హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు : కలెక్టర్

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొం దించేందుకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిం చారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ నెల్లూరు బస్టాండ్, రిమ్స్ మీదుగా మినీ స్టేడియం వరకూ సాగింది. అనంతరం అక్కడ తిరంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3 నుంచి జిల్లావ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా ర్యాలీల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీల్లో పాల్గొనాలని ఆమె కోరారు. ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్, ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మి ప్రసన్న, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్.సుశీల, డిఇఒ ఎ.కిరణ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, డిఎస్‌డిఒ జి.రాజరాజేశ్వరి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

ఇంజినీరింగ్ విద్యాఫలాలను పూర్తిగా ఆస్వాదించడానికి విద్యార్థులు తొలి నుంచే ప్రణాళికాయుతంగా సన్నద్ధం కావాలని స్థానిక రైజ్ కష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సోమవారం క్లాసులు ప్రారంభించారు. ఈ క్యాక్రమంలో కళాశాల ట్రెజరర్ శిద్దా భరత్, చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, డైరెక్టర్ ఎవి. భాస్కర రావు, మేనేజ్ మెంట్ సభ్యురాలు శిద్దా ప్రవల్లిక, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. . ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి..

13న వాలీబాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

చైనాలోని శాంగ్లోలో డిసెంబర్ 4 నుంచి 13 వరకూ నిర్వహిస్తున్న అండర్-15 బాల, బాలికల ప్రపంచ స్కూల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ జట్ల కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన క్రీడాకారుల ఎంపిక ఈనెల 13న నిర్వమిస్తున్నట్లు డిఇఒ ఎ. కిరణ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్రోవగుంట లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉదయం 9 గంటలకు ఈ ఎంపికలు ప్రారంభమవుతాయని ఎస్‌జిఎఫ్ కార్యదర్శి హాజీరా బేగం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18న విజయవాడలోని పడమట కేబీసీ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జట్ల ఎంపికలో పాల్గొంటారన్నారు. అనంతరం జాతీయ జట్టు ఎంపికలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

13న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళాకు ఐటి ఐటిఇ. ఎస్.బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మసీ. రిటైల్ టెలి కాలింగ్ లాంటి కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన వారు జాబ్ మేళాకు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరుకానున్నట్లు మంత్రి తెలిపారు.

45 ప్రజాశక్తి

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు..

అక్షరం.. అక్షరం.. అభ్యుదయంతో, ప్రతి అక్షరం ప్రజల పక్షమై

వాస్తవాలను విశ్లేషిస్తూ..ప్రజా కోణంలో కథనాలను వెలువరిస్తూ

ప్రజల పత్రిక గా ప్రజాశక్తి 45వార్షికోత్సవం జరుపుకుంటున్న

శుభ సందర్బంగా పాత్రికేయ మిత్రులకు, పాఠక లోకానికి శుభాకాంక్షలు.

రామకూరు చారిటబుల్ ట్రస్ట్

రామకూరు - జె పంగులూరు మండలం, బాపట్ల జిల్లా.

నరేంద్రవర్మ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రజలకు మేలు చేసే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో మండలంలోని పేరలి గ్రామానికి చెందిన వైసిపి మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు మీరయ్య, మరో 24 మంది వైసీపీ నుండి టిడిపిలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సమక్షంలో చేరారు. వారికి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ తెలుగుదేశం విధి విధానాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా విధానం, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు నచ్చి తెలుగుదేశంలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్ల వసంతరెడ్డి, టిడిపి ప్యారలి గ్రామ అధ్యక్షులు రాజా, కర్లపాలెం గ్రామ అధ్యక్షుడు బాజీ, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న తహశీల్దారు సింగారావు

డెంగీ కేసుల్లేవు..

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో డెంగ్యూ పాజిటివ్ కేసులేమీ లేవని తహశీల్దారు పి సింగారావు తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో అధికారులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడారు. మండలంలో డెంగ్యూ వ్యాధి గుర్తించి, నిరోధించేందుకు మండలంలోని పలు గృహాలను వైద్య సిబ్బంది సందర్శించారని చెప్పారు. జ్వరం, తలనొప్పి, కళ్ళ వెనుక నొప్పి, కీళ్ల నొప్పి, శరీర నొప్పి, చర్మంపై ఎరుపు మచ్చలు వంటి డెంగ్యూ లక్షణాలున్న వారిని గుర్తించి వారి రక్త నమూనాలు తీసి నిర్ధారణ పరీక్షలు చేయించారని అన్నారు. మండలంలో 16,928 గృహాలు ఉండగా ఆరు రోజుల్లో 5,865 గృహాలను సిబ్బంది సందర్శించారని తెలిపారు. ఇందులో 78 జ్వర కేసులను గుర్తించారని అన్నారు. ఈ 78 జ్వరం కేసుల్లో 13 డెంగ్యూ పరీక్షలు చేశారని, ఈ పరీక్షల్లో డెంగ్యూ పాజిటివ్ కేసులేమీ నమోదు కాలేదని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కానప్పటికీ ప్రజలు డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇందుకుగాను జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె సుమంత్, సిహెచ్ఓ జి భారతి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ పాల్గొన్నారు.

పేకాట జూదరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఐదుగురు జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని రాజు బంగారుపాలెం గ్రామ శివారులో పేకాటాడుతున్న ఐదుగురు జూదరులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.5200 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. ట్రైనీ ఎస్ఐ అనూష పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ రాజీనామా ఆమోదం

- చైర్మన్ మించాల అధ్యక్షతన సమావేశం
- హాజరైన శాసన సభ్యులు కొండయ్య
- వైసీపీ కౌన్సిలర్ల గైర్హాజరు

మాట్లాడుతున్న చైర్మన్ మించాల సాంబశివరావు

ప్రజాశక్తి - చీరాల

మునిసిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యునిగా శాసన సభ్యులు ఎంఎం కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా 20వ వార్డు వైసిపి కౌన్సిలర్, 2వ వైస్ చైర్మన్ శిఖాకొల్లి రామ సుబ్బులు గతంలో తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అయితే అనివార్య కారణాలతో ఆమె చేసిన రాజీనామా అప్పట్లో ఆమోదం పొందలేదు. తాజాగా సోమవారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆమె రాజీనామాను కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ఆమె తన వైస్ చైర్మన్ పదవిని కోల్పోయారు. ఆమె స్థానంలో 2వ వైస్ చైర్మన్ ఎన్నిక త్వరలో జరుగనుంది. ఇదిలా ఉండగా అత్యవసర కౌన్సిల్ సమావేశానికి వైసిపికి చెందిన కౌన్సిలర్లు హాజరు కాలేదు. సమావేశంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, మేనేజర్ శ్రీనివాసన్, సీనియర్ అసిస్టెంట్ సుచేంద్ర హాజరైయ్యారు.

సిఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులు తనపై హత్యాయత్నం చేశారని ఆరోపణ
- వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

వైసిపి ఇన్‌ఛార్జి అశోక్ బాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైతుల కోసం దీక్ష చేస్తున్న తనపై హత్యాయత్నానికి పాల్పడ్డ రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు, నగరం ఎస్ఐ బండ్ల భార్గవ్, అడవులదీవి ఎస్ఐ బత్తుల బాబూరావు, హెడ్ కానిస్టేబుల్ యార్లగడ్డ సోమశేఖర్‌పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఎస్పీ వకుల్ జిందాల్, రేపల్లె డిఎస్పిలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లి నుండి గంగోలు అప్రోయెంట్ మురుగు కాలువలో గుర్రపు డెక్క వలన పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని రైతులు తనకు తెలపడంతో రైతుల సమస్య పరిష్కారానికి జలదీక్ష చేపట్టినట్లు తెలిపారు. సంబంధిత అధికారులను రైతుల సమస్య పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అధికారులు నామమాత్రపు పనిచేసి సమస్య అలాగే వదిలేయడంతో గుర్రపు డెక్క తొలగింపు పనిని ఎందుకు ఆపివేశారని సంబంధిత అధికారులను తాను ప్రశ్నించినట్లు తెలిపారు. అధికారుల నుండి ఏటువంటి స్పందన రాకపోవటంతో రైతు సమస్య కోసం ఇరిగేషన్ కార్యాలయం వెలుపల దీక్ష చేపట్టను న్నట్లు రేపల్లె డిఎస్పికి తెలిపినట్లు తెలిపారు. ఆయన స్వం దించి ఇరిగేషన్ కార్యాలయం వద్దకు రానున్నట్లు చెప్పడంతో డిఎస్పి కోసం ఎదురు చూస్తున్న తనపై రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు, నగరం ఎస్ఐ బండ్ల భార్గవ్, అడవులదీవి ఎస్ఐ బత్తుల బాబూరావు, హెడ్ కానిస్టేబుల్ యార్లగడ్డ సోమశేఖర్ తదితరులు తనపై విచక్షణారహితంగా దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషిస్తూ నడిరోడ్డులో ఈడ్చుకుంటూ తీసుకువెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐ మల్లికార్జునరావు తన చొక్కా చించి, తన అవయవాలు దెబ్బతినే విధంగా పిడి గుద్దులు గుద్దారని, తన మర్మాంగాలను నొక్కుతూ తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. రైతుల సమస్య పరిష్కరించండని కోరేందుకు వెళ్లిన తనపై అత్యంత క్రూరంగా ప్రవర్తించిన పోలీసు సిబ్బందిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దేవాదాయ భూములకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

మాట్లాడుతున్న నారాయణం శరత్చంద్ర

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అనాది నుండి అర్చకులకు కేటాయించి వారి అనుభవంలో ఉన్న ఈనాం భూములకు అడంగల్, పాస్ బుక్‌లు అర్చకుల పేరుతో ఇవ్వాలని నవ్యాంధ్ర అర్చక, సర్వీస్ ఈనామ్ దారుల సేవా సమితి అధ్యక్షులు నారాయణం శరత్ చంద్ర కోరారు. స్థానిక గుల్లపల్లి శివాలయంలో అర్చకులు, ఈనాం దారుల సమావేశం సోమవారం నిర్వహించారు. అర్చకులకు దేవాలయంలో కేటాయిం చిన ఈనాం భూములు వారి సంరక్షణలోనే ఉంటూ ఫలసాయాన్ని అనుభవిస్తూ స్వామివారి సేవ చేస్తు న్నారని అన్నారు. 2015-16లో కోర్టు ఇచ్చిన తీర్పుని దేవాదాయ ధర్మాదాయ శాఖ తప్పనిసరిగా అమలు పర్చాలని, అర్చకుల గౌరవ ప్రతిష్టలు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో వేదాంతం వరదాచార్యులు, పొన్నపల్లి సత్యనారా యణ, నాంపల్లి జగన్నాథ శాస్త్రి, దిట్టకవి లక్ష్మాచార్య లు, జంజనం హేమశంకరరావు, స్వర్ణ శ్రీనివాస్ శర్మ, రావూరి ఆంజనేయులు, వేదాంతం బాలమురళీ కృష్ణ మాచార్యులు, బయ్యన వెంకట్రావు, బృందావనం ఫణి కుమార్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఇఒ పురుషోత్తం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పరిశుభ్రత పాటించాలని, వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిఇఒ పురుషోత్తం విద్యార్థులకు సూచించారు. మండలంలోని గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు పరీక్షల నిర్వహణ విధానం గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న డెంగ్యూ జ్వరాల పట్ల విద్యార్థులకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. వ్యర్థాలు, పాతబడిన వస్తువులు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి నీళ్లు నిలవ లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఒ సంజయ్ కుమార్, ఎపిఒ డివి శ్రీనివాస్, సమీర్ చంద్ర పాల్గొన్నారు.

తూర్పు కొప్పెరపాడు సొసైటీ అధ్యక్షులుగా గొల్లపూడి

గొల్లపూడి ఆంజనేయులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా గ్రామానికి చెందిన గొల్లపూడి ఆంజనేయులు ఎంపిక చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా అలవల పాడుకు చెందిన తెలుగు దేశం నాయకులు కోమటి ప్రసాదరావు, తూర్పు తక్కెల పాడుకు చెందిన శృంగవరపు శేషయ్యను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సొసైటీ పరిధిలో తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్ళపాడు, అలవలపాడు గ్రామాలు ఉన్నాయి. మండలంలోని జనకవరం సొసైటీ అధ్యక్షులుగా చిలుకూరి కోటేశ్వరరావు, సభ్యులుగా చిలుకూరి రామాంజనేయులు, తలపనేని సాంబశివరావు, బూదవాడ సొసైటీ అధ్యక్షునిగా అలవల రామిరెడ్డి, సభ్యులుగా మల్లె సుబ్బారావు, గోరంట్ల శ్రీనివాసరావు, నూజెల్లపల్లి సొసైటీ అధ్యక్షునిగా మద్దినేని కోటేశ్వరరావు, సభ్యులుగా మద్దినేని పూర్ణచంద్రరావు, విప్పర్ల పోతురాజును ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - అమృతలూరు

వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆదేశాల మేరకు అమర్తలూరు మండలం యలవర్రులో 'బాబు షురిటీ, మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, సూపర్ సిక్స్ అని చెప్పి ప్రజలను మోసం చేసిన పరిస్థితులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మానుకొండ నాయుడమ్మ, సర్పంచ్ మండే నాగేశ్వరావు, వైసిపి అధ్యక్షులు తమలపాకుల ప్రేమయ్య, శర్వన్, మానుకొండ విజయ్ మోహన్, మేషక్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భట్టిప్రోలు : మండలంలోని ఐలవరంలో వైసిపి మండల అధ్యక్షులు మాచర్ల తులసీ రంగారావు ఆధ్వర్యంలో 'బాబు షఉటీ, మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని, గెలుపొందాక వాటిని విస్మరించారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న శివప్రసాద్

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. మండలంలోని కనగాల యాదవపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఆయన సోమవారం భూమి పూజ చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని అన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేయను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పూషడపు కుమారస్వామి, తెలుగుదేశం మండల అధ్యక్షులు తాత ఏడుకొండలు పాల్గొన్నారు.

యోగా పోటీలో గెలుపొందిన విద్యార్థులు

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 10న ఒంగోలులోని ఎస్సీ కెఆర్ అండ్ ఎస్ఎవిఎస్ ఓరియంటల్ స్కూల్లో జరిగిన 50వ ఉమ్మడి ప్రకాశం జిల్లా యోగా అసోసియేషన్ పోటీల్లో మండలంలోని చందలూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 2025-26కు సంబంధించి 10 టు 12 కేటగిరీల్లో ప్రథమ స్థానాన్ని పాఠశాలకు చెందిన ఎ తేజచరణ్, ద్వితీయ స్థానాన్ని ఎన్ నిరీక్షణరావు సాధించారు. బాలికల్లో ప్రథమ స్థానా న్ని ఎన్ రత్నకుమారి, ద్వితీయ స్థానాన్ని కె హెప్సిబా, తృతీయ స్థానాన్ని వి అమూల్య సాధించారు. 12 టు 14 కేటగిరిలో బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని ఎం వెంకటేష్, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని ఎన్ శృతి, ద్వితీయ స్థానంలో ఎ లిఖిత, తృతీయ స్థానంలో ఎన్ భవ్యశ్రీ విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ మాట్లాడుతూ యోగా జిల్లా స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపర్చటం ఆనందంగా ఉందని అన్నారు. ఈనెల 23, 24వ తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరచి బహుమతులను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పిడి మధు, పిడి ప్రతిమ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు విజేతలైన విద్యార్థులను అభినందించారు.

ఎంఒయు పత్రాలు చూపుతున్న దృశ్యం

రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై 2రోజుల వర్క్ షాపును ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై 2రోజుల వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్‌షాపు సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి వివిధ రంగాల్లో నిష్ణాతులైన అధ్యాపకులు, రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే ఇంజినీరింగ్ నిపుణులచే రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై అవగాహన కల్పించనున్నట్లు సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాపు బిటెక్ నందు రెండు, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వాటర్ రిసోర్స్ ఇంజినీరింగ్, రివర్ నెట్‌వర్క్, రిమోట్ సెన్సింగ్ వంటి ఆధునిక సివిల్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాపునందు డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు, జె విజయ్ కుమార్ పాల్గొన్నారు.

డ్రైనేజీ అధికారులతో నేడు సమీక్ష

ప్రజాశక్తి - వేమూరు

నక్కా ఆనందబాబు

ఈ నెల 12న అనగా మంగళవారం అమర్తలూరు మండలం కూచిపూడి లాకుల వద్ద నీటిపారుదల శాఖ, మురుగునీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు ఆనందబాబు క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. సమావేశానికి శాసన సభ్యులు ఆనందబాబు పాల్గొంటారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, టిసిలు, ప్రాజెక్టు కమిటీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొనాలని కోరారు.

అశ్రు నయనాలతో వెంకటస్వామి అంత్యక్రియలు

ప్రజాశక్తి - చిన్నగంజాం, పంగులూరు

హెడ్ కానిస్టేబుల్ పర్వతరెడ్డి వెంకటస్వామి (52) మృతికి ఎస్పీ తుషార్ డూడి సంతాపం తెలిపారు. జె పంగులూరు పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామి (52) ఈనెల 10న గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని సోపిరాల గ్రామంలోని ఆయన స్వగృహం నందు మృత దేహాన్ని ఉంచగా చీరాల డిఎస్పి మొయిన్, అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జున, పోలీసు అధికారులు, సిబ్బంది, సహ ఉద్యోగులు పూల మాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం స్థానిక స్మశానవాటిక లో పోలీసు లాంఛనాలతో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. వెంకటస్వామి 1993లో తూర్పు గోదావరి జిల్లాలో ఎఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరారు. అనంతరం ఎఆర్ నుంచి సివిల్‌కు మారి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది నారు. ప్రస్తుతం జె పంగులూరు పోలీసు స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పి తెలిపారు. శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తీవ్ర శోకసంద్రంలో వున్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. దగ్గరుండి పోలీసు అధికార లాంఛనాలతో మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని అద్దంకి రూరల్ సిఐ డి మల్లికార్జునరావు, జె పంగులూరు, చినగంజాం ఎస్ఐలు బి వినోద్ బాబు, ఎస్ రమేష్‌ను ఎస్పి ఆదేశించారు. మృతుని సతీమణి హేమలత, కుమార్తెలు శ్రీలక్ష్మి, పల్లవిలను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం పోలీసు శాఖ నుండి రూ.లక్ష నగదు మృతుని సతీమణికి అందజేశారు.

డెంగీ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వైద్యారోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ

ప్రజాశక్తి - బాపట్ల

డెంగ్యూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ సూచించారు. అన్ని శాఖల అధికారులు డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ జ్వరం ఎవరికి రాకూడదని అన్నారు. ఎవరు ఈ వ్యాధితో ఇబ్బంది పడకూడదని అన్నారు. నగరం మండలంలో డెంగ్యూ సోకడంతో అక్కడ వైద్యానికి సిబ్బందిని అప్రమత్తం చేశామని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో డెంగ్యూ ప్రబలకుండా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రధానంగా మూల పడేసిన కూలర్లు, కొబ్బరిబొండాల్లో దోమలు గుడ్లు పెట్టడంతో దోమల సంతతి పెరుగుతుందని అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి

డిఎంహెచ్ఒ విజయమ్మ

దోమలు నిర్మూలనకు నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమల లార్వాను నిర్మూలించాలని అన్నారు. డెంగ్యూ లక్షణాలను ఆమె వివరించారు. ఒళ్ళు నొప్పులు, కంటి వెనుక నొప్పులు, జ్వరం వస్తుందని అన్నారు. డెంగ్యూ మేమేరేజ్ ఫీవర్‌తో మానవ శరీరంలో రక్త కణాలు తగ్గుతాయని అన్నారు. వ్యాధి తీవ్ర రూపం దాల్చకముందే నిపుణులైన వైద్యులను సంప్రదించి తక్షణమే వైద్యం చేయించుకోవాలని అన్నారు. ప్రధానంగా పరిసరాల్లో దోమల నివారణ ఫాగింగ్, నీటి కాలుష్యం నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టి దోమలు నిర్మూలించాలని అన్నారు. దీనిపై మండల స్థాయి అధికారులకు సైతం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఎయిడ్స్ నివారణకు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

ఎయిడ్స్, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 12 నుండి అక్టోబర్ 11 వరకు 8 వారాల పాటు ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన గోడప్రతులను వైద్య ఆరోగ్య అధికారులతో కలిసి ఆమె సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాల్లో కళాజాత కార్యక్రమాల ద్వారా ఇంటింటికి తిరిగి ఎయిడ్స్ నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని అన్నారు. ప్రభుత్వ జిల్లా, ఏరియా ఆసుపత్రుల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించి హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, డ్రగ్స్‌పై యువత

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు

దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఎవరికైనా హెచ్ఐవి, ఎయిడ్స్ సోకినట్లు అనుమానం వస్తే హెచ్ఐవి నిర్ధారణ పరీక్ష సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ఐసిటిసి కేంద్రాల్లో పూర్తిగా ఉచితంగా చేస్తారన్నారు. కార్యక్రమంలో లెప్రసి, ఎయిడ్స్, టిబి జిల్లా అధికారి షేక్ మహమ్మద్ సాదిక్, క్లస్టర్ ప్రోగ్రామ్ జిల్లా మేనేజర్ జానీభాష, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైళ్లు రద్దు కావటంతో అదనపు బస్సులు

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళు రైళ్లు తాత్కాలికంగా రద్దు కావటంతో రేపల్లె నుండి తెనాలి, గుంటూరు వెళ్లేందుకు ఎపిఎస్ ఆర్‌టిసి ప్రయాణికుల కోసం అదనపు బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎస్ సునీల్



డిపో మేనేజర్ ఎస్ సునీల్‌కుమార్

కుమార్ తెలిపారు. రేపల్లె, తెనాలి, గుంటూరు1 డిపోల నుండి అదనపు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేశామని, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిసరాలు శుభ్రం చేయిస్తున్న కార్యదర్శి మోహన్‌బాబు

జ్వరాలపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో సోమవారం జ్వరాలపై పంచాయతీ కార్యదర్శి దొప్పలపూడి మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహించారు. విషజ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిలవ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఇంటి పక్కన ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచి వాతావరణ కాలుష్యం తగ్గించాలని అన్నారు. సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఓబులార్, సుబ్బాయమ్మ, అనిత, టి అంబేద్కర్, సుబ్బయ్య, రమణ, శిరీష, తిరుపతి, వందనం పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి కోరారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు స్వీకరించారు. చుండూరు మండలం వేటపాలెంకు చెందిన ఏమని కనకారెడ్డి, భట్టిప్రోలుమండలం పెసర్లంకకు చెందిన ముమ్మనేని రాఘవరావు పెసర్లంకలోని తన భూమిని ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరినట్లు తెలిపారు. రేపల్లె పట్టణానికి చెందిన దామెర్ల శ్రీనివాసరావు అరవపల్లి నందు భూమిని సర్వే చేసి హద్దులు చూపించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. చట్టపరిధిలో విచారణ చేసి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న తహశీల్దారు రవికుమార్

అర్జీలు త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఒల సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో తహశీల్దారు కె రవి కుమార్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని విఆర్ఒలకు సూచించారు. రైతుల నుంచి ఏదైన అర్జీ వచ్చినట్లయితే వాటిని త్వరగా పరిష్కరించాలని చెప్పారు. రెవెన్యూ సేవలను రైతులు, ప్రజలకు వివరించాలని సూచించారు. తహశీల్దారు కార్యాలయానికి వచ్చిన ఏ వ్యక్తి పని కాలేదని నిరాశతో వెనుతిరిగి వెళ్ళకూడదని ఆదేశించారు. అర్జీదారులు తన వద్దకు రాకుండా విఆర్ఒలు తమ వద్దనే పరిష్కరించాలని సూచించారు. సమస్య పెద్దదైనప్పుడే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో విఆర్ఒలు సత్యనారాయణ, శేషు బాబు, పావని, వలేరు రవి, వసంతరావు, కంప్యూటర్ ఆపరేటర్ గంగాధర్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ అన్సారియా

యలమంద, ప్రశాంతి దంపతులకు చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులకు ఒక లక్షా 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సం సందర్భంగా ఈ నెల 2న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామంలో పర్యటించిన నేపథ్యంలో దర్శికి చెందిన గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులు పోలియో కలిగిన 5 సంవత్సరాల తన కుమారుడుతో సిఎంను కలిశారు. తన కుటుంబాన్ని ఆదుకోవాలని తన కుమారునికి సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని అర్జీ ఇచ్చారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులకు ఒక లక్షా 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. త్వరలో సదరం సర్టిఫికెట్ ఇస్తామని యలమంద, ప్రశాంతి దంపతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ గోపాలకృష్ణ

అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కారం

- అధికారులకు జేసీ గోపాలకృష్ణ ఆదేశం
- పిజిఆర్ఎస్‌కు వెల్లువెత్తిన అర్జీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసుతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, సంబంధిత శాఖలకు వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, కుమార్ పాల్గొన్నారు.

ముప్పా సురేష్‌కు సుప్రీంలో చుక్కెదురు

ముందస్తు బెయిల్‌కు నిరాకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ టిడిపి నాయకులు, మాజీ ఎంపిటిసి ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో ప్రధాన నిందితుడు ముప్పా సురేష్‌బాబుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సురేష్‌బాబుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు దేశంలోని సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఒంగోలులో టిడిపి నేత ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో ముప్పా సురేష్ బాబు ప్రధాన నిందితుడుగా ఉన్నారు. వీరయ్యచౌదరి హత్య కేసులో పోలీసులు ఇప్పటికే 9 మందిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని సురేష్‌బాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ పొందేందుకు.. పిటిషనర్‌కు అర్హత లేదని ధర్మాసనం తేల్చింది. డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ వంటి ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని.. సురేష్‌బాబు తరఫున న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలపగా.. కింది కోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్ న్యాయవాదికి ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అర్హత లేదంటూ సురేష్‌బాబు పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

ప్రజాసమస్యల పరిష్కారంలో

అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

ఇన్‌ఛార్జి జేసీ గంగాధర్ గౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఇన్‌ఛార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 160 వినతులు అందాయి. పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటికి సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి జేసీ గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించడానికి ఘనంగా ఆహ్వానించాలన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సమస్యలు వింటున్న అధికారులు

ఆర్‌టిజిఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులందరూ వారి కార్యాలయంలోని డాక్యుమెంట్లు, ప్రభుత్వ ఉత్తర్వులు, సర్క్యులర్ మెమోలు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరములన్నింటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. గత వారం రోజుల నుండి ఎవరూ డాక్యుమెంట్లను అప్లోడ్ చేయడం లేదని అన్నారు. రోజుకు సుమారు 100 డాక్యుమెంట్లను అప్లోడ్‌కు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ పి. శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్య, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులు, మహిళల ఫిర్యాదులు

అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి..

ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వృద్ధులు, మహిళల ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన 54 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించారు. కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్‌డూడి

కమిషనర్ వెంకటేశ్వరరావుకు ప్రమోషన్

స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుకు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 సంవత్సరంలో గ్రూప్-1 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఆయన విధులలో చేరారు. ప్రస్తుతం డాక్టర్ కె.వెంకటేశ్వరరావు గ్రేడ్-1 కమిషనర్‌గా ఒంగోలులో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతిని ప్రభుత్వం కల్పించింది. ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా గత రెండేళ్లుగా కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సూచనల మేరకు నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు, నగరాభివృద్ధికి, పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరంలో ఉదయం వేళల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతూ పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావుకు ప్రమోషన్ వచ్చిన సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కమిషనర్ వెంకటేశ్వరరావు

15 నాటికి దత్తత ప్రక్రియ పూర్తి చేయండి

- గృహాల నిర్మాణాలలో పురోగతి కనిపించాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 15 నాటికి బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్‌డిఓలు ఈఓఆర్‌డిలు, ఆర్‌డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. పి-4 కార్యక్రమం పురోగతి, హౌసింగ్ పురోగతి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఉపాధి హామీ పథకం పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నాటికి జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని, అందుకనుగుణంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సమీక్షిస్తూ.. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాల నిర్మాణాలలో పురోగతి కనిపించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు గృహనిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎంపిడిఒలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వీడియో సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా.. క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమిషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో

నైపుణ్యాభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధి పెంపుదలకు ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలతో నైపుణ్యాభివృద్ధి చర్యలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రి జయంత్‌చౌదరి సమాధానమిస్తూ దేశంలో గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాలలోని వారికి నైపుణ్యాభివృద్ధి పెంపుదలకు పి.యం. కుశాల్ వికాస్ యోజన, జం సిక్షన్ సంస్థాన్, నేషనల్ ట్రైనింగ్ ప్రమోషన్ స్కీం, క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ స్కీం మొదలగు పథకాలను పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ పలు ప్రభుత్వ సంస్థలతో అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతికతలు, వత్తిపరమైన నైపుణ్యాలను ప్రజలకు కలుగజేస్తున్నామన్నారు. ఇందులో 25 లక్షల మంది యువత లబ్ది పొందారని తెలిపారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉప సర్పంచి

మంత్రిని కలిసిన ఉప సర్పంచి

ప్రజాశక్తి-కొండపి

కొండపి పంచాయతీని సర్పంచి, ఉపసర్పంచులు అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మంత్రి స్వామిని తూర్పునాయుడు పాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఉప సర్పంచి శంకర్ వాసంతి, వార్డు మెంబర్లు సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొండపి పంచాయతీలో అభివృద్ధి పనుల గురించి చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి గ్రామ నాయకులు ఎన్.సుబ్బారామయ్య, కూనంనేని రమేష్, రావెళ్ల రఘునాథబాబు, అద్దెపల్లి శ్రీను, ఆరికట్ల వెంకటరావు, కందిమళ్ల రమేష్, కాశయ్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.